ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -169 పేజీలు - 8 వెల - 03/- గురువారం 25 సెప్టెంబర్ 2025

# ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ



### ఉపరాష్ట్రపతి పర్యటన

**ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు**

**ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్**

**పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు**



విజయవాడ **సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్:** తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

మిగతా 2లో...

# భారీగా మెడికల్ సీట్ల పెంపు

**ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం**

**రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు**

**దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు**

**బీహార్‌కు కేంద్రం వరాల జల్లు -కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్** అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ. 6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి

మిగతా 2లో...



# పరువు నష్టం నేరంకాదు..

### మార్పులు అవసరం: సుప్రీంకోర్టు

**పరువు నష్టం చట్టాన్ని నేరరహితం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్న సుప్రీంకోర్టు**

**'ది వైర్' న్యూస్ పోర్టల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అంగీకారం**

**జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్ వేసిన పరువు నష్టం కేసును సవాల్ చేసిన జర్నలిస్టులు**

**ఇదే అంశంపై రాహుల్ గాంధీ పిటిషన్ కూడా పెండింగ్‌లో ఉందని గుర్తు చేసిన కపిల్ సిబాల్**

**అన్ని పిటిషన్లను కలిపి విచారించనున్నట్లు ప్రకటించిన సుప్రీం ధర్మాసనం**

2లో.



# సువర్ణాధ్యాయం... మెగా డీఎస్సీ!

**విజేతలకు నియామక పత్రాలు అందజేయనున్న ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, లోకేశ్ చేతులమీదుగా అందజేత**

**సచివాలయం వద్ద ప్రాంగణంలో విస్తృత ఏర్పాట్లు**



అమరావతి, **సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్:** రాష్ట్రచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అతిపెద్ద డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం నేడు (25-09-2025) విజేతలకు నియామక పత్రాలు అందించబోతోంది. అమరావతి సచివాలయం సమీపంలో ఏర్పాటుచేసిన ప్రాంగణంలో ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది

మిగతా 2లో...

# టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట

- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించిన హైకోర్టు
- తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా



2లో.

# ప్రతి పక్షహోదా కోసం.. హైకోర్టుకు జగన్

- పిటిషన్ విచారణకు స్వీకరించిన ధర్మాసనం
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు
- తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా
- ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం

అమరావతి, **సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్:** అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్పై విచారణ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రతివాదులకు బుధ వారం కీలక ఆదేశాలు జారీ చేసింది.. తదుపరి విచారణ వాయిదా వేసింది..

మిగతా 2లో...



# ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



2లో.

# ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

**మల్లాపూర్ సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీలు మండలాల పరిధిలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ చేపట్టారు. మండలలోని ఎంపీటీసీలు సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డిఓలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు..

మిగతా 2లో...



# మోడీ అవినీతి పాలనకు ముగింపు

**రాబోయే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం**

**నితీశ్‌ను బీజేపీ మానసికంగా రిటైర్‌మెంట్ చేసింది**

**: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే కీలక వ్యాఖ్యలు**

**సమావేశానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి**

పాట్నా **సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కేంద్రంలో మోడీ ప్రభుత్వ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ను బీజేపీ నాయకత్వం

మిగతా 2లో...



# ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ

(మొదటి పేజి తరువాయి)

అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ-.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్' అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.




# భారీగా మెడికల్ సీట్ల పెంపు

(మొదటి పేజి తరువాయి)

రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు- కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు- భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య

సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు- ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

# మోడీ అవినీతి పాలనకు ముగింపు

(మొదటి పేజి తరువాయి)

మానసికంగా రిటైర్‌మెంట్ చేసిందని ఆరోపించారు. దీన్ని అది బాధ్యతగా భావిస్తుందని వ్యాఖ్యానించారు. పాట్నాలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రారంభోపన్యాసంలో ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. ఖర్గే అధ్యక్షతన పాట్నాలోని సదాకత్ ఆశ్రమంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్య నేతలు హాజరయ్యారు. స్వాతంత్ర్యం తర్వాత బీహార్‌లో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. అయితే మన ఓటరు జాబితాను అధికారికంగా ట్యాంపింగ్ చేస్తున్న వేళ మన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేయాలని ఖర్గే సూచించారు. ఇలాంటి సమయంలో బీహార్‌లో సీడబ్ల్యూసీ సమావేశాన్ని నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు. మోడీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమవడం వల్లే మన దేశం అంతర్జాతీయంగా సమస్యలు ఎదుర్కొంటున్నదని ఖర్గే దుయ్యబట్టారు. ఎవరినైతే ప్రధాని తన స్నేహితులుగా చెబుతున్నారో వారే ఇప్పుడు భారత్‌ను సమస్యల వలయంలోకి నెట్టారని ఆరోపించారు. సరిగ్గా 85ఏండ్ల కింద రామ్‌గఢ్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో మొదటి రాజ్యాంగ ప్రతిపాదనను ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేసుకున్నారు. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహా పలువురు కలిసి దేశ పౌరులకు "ఒక వ్యక్తి, ఒక ఓటు" హక్కును కల్పించారని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది నిష్పాక్షికమైన, పారదర్శకమైన ఎన్నికలు అని ఖర్గే అన్నారు. కానీ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత గురించి నేడు తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి బదులుగా, ఈసీ అఫిడవిట్లను డిమాండ్ చేస్తోందని తెలిపారు. లక్షలాది మంది ప్రజల ఓట్లను తొలగించడానికి దేశవ్యాప్తంగా కుట్ర జరుగుతోందని, బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్))ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్‌ను ప్రస్తావిస్తూ ఆయన ఆరోపించారు. ఓటు దొంగతనం అంటే దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, బలహీనులు, పేదలకు చెందిన రేషన్లు, పెన్షన్లు, మందులు, పిల్లల స్కాలర్‌షిప్‌లు, పరీక్ష ఫీజులను దొంగిలించడమేనని ఖర్గే విమర్శించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' బీహార్ ప్రజలలో అవగాహన పెంచిందని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగంగా మద్దతుగా నిలిచారని ఆయన అన్నారు.

# సువర్ణాధ్యాయం...మెగా డీఎస్సీ!

(మొదటి పేజి తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ చేతులమీదుగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ఏడాది బాధ్యతలు చేపట్టిన వెంటనే 13-6-2024న మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశారు. ఆ తర్వాత అన్ని అవాంతరాలను అధిగమించి రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ మెగా డీఎస్సీ క్రతువును విజయవంతంగా ముందుకు నడిపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఒకసారి చరిత్రను పరిశీలిస్తే డీఎస్సీల ఛాంపియన్ చంద్రబాబునాయుడేనని స్పష్టమవుతోంది. 1994 నుంచి 2025 వరకు గత 31సంవత్సరాల్లో 14 డీఎస్సీలను ప్రకటించడం ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీచేసిన ఘనత తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలకే దక్కుతుంది.

అయిదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టును భర్తీచేయని వైసీపీ పెద్దలు కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. దీనిపై మొత్తం 106 కేసులు దాఖలు చేశారు. అయితే మొదటి నుంచి ఈ విషయంలో చిత్తశుద్ధితో ఉన్న మంత్రి లోకేశ్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా నియామక ప్రక్రియ పూర్తయ్యేలా చేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ (20-4-2025) విడుదల చేశాక కేవలం 150 రోజుల వ్యవధిలో నియామక ప్రక్రియను పూర్తిచేసి రికార్డు సృష్టించారు. మొత్తం 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, ఎంపికైన 15,941 మందికి గురువారం నియామక పత్రాలు అందజేయనున్నారు.మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మెగా డీఎస్సీ ప్రక్రియలో ఎక్కడా ఎటువంటి విమర్శలకు తావులేకుండా అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 5.3లక్షలమంది అభ్యర్థులు మెగా డీఎస్సీ పరీక్షకు హాజరయ్యారు. పూర్తి పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించిన ప్రభుత్వం ఆ తర్వాత కీ, మెరిట్ జాబితాను ఆన్‌లైన్‌లో ప్రచురించారు. అన్నిస్థాయిలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుచేసి సమర్థవంతంగా ఫిర్యాదులను పరిష్కరించారు. ఎస్సీ వర్గీకరణతోపాటు తొలిసారిగా 3 శాతం క్రీడాకోటాను కూడా అమలుచేశారు. క్రీడా కోటా ద్వారా 372 మంది క్రీడాకారులకు టీచర్ ఉద్యోగాలు లభించాయి.

మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడా కోటా సహా అన్ని కేటగిరిల్లో వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేశారు. ఇకపై ప్రతిఏటా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీచేస్తామని మంత్రి నారా లోకేష్ ఇదివరకే ప్రకటించారు. ప్రస్తుతం డీఎస్సీలో మిగిలిపోయిన 406 పోస్టులతోపాటు కొత్తగా ఖాళీ అయ్యే పోస్టులతో వచ్చే ఏడాది మరో డీఎస్సీ ప్రకటించనున్నారు. ప్రస్తుత మెగా డీఎస్సీలో అత్యధికంగా రాయలసీమలోని కర్నూలు జిల్లాలో 2590 టీచర్ పోస్టులను భర్తీచేయనున్నారు. మెగా డీఎస్సీ - 2025లో ఎంపికైన 15,941 మంది అభ్యర్థుల్లో 7,955 మంది (49.9%) మహిళలు కాగా, 7,986 మంది (50.1%) పురుషులు ఉన్నారు. పురుషులతో సమానంగా దాదాపు 50 శాతం మంది ఎంపిక కావడం ఈ డీఎస్సీలో మరో విశేషం.

సచివాలయం సమీపంలోని ప్రాంగణంలో మెగా డీఎస్సీ కార్యక్రమాన్ని పండుగవాతావరణంలో నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. సబ్జెక్టుల వారీగా రాష్ట్రస్థాయిలో టాపర్లుగా నిలచిన 16మంది, ఆరుగురు స్ఫూర్తిదాయక విజేతలకు కలసి 22 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేతులమీదుగా నియామక పత్రాలు అందజేస్తారు. మిగిలిన వారికి ప్రాంగణంలోనే అధికారులు నియామక పత్రాలు ఇచ్చేవిధంగా ఏర్పాట్లు చేశారు.

## ప్రతి పక్షహోదా కోసం..హైకోర్టుకు జగన్

(మొదటి పేజి తరువాయి)

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ కార్యదర్శి, శాసన వ్యవహా రాల కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్ పై తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది..

**విపక్ష హోదాకు స్పీకర్ నిరాకరణ..**

కాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని ఏపీ హైకోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. తనను ప్రతిపక్ష నేతగా గుర్తించేందుకు నిరాకరిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన స్పీకర్ రూలింగ్ చట్టవిరుద్ధమైందిగా ప్రక టించాలని కోరారు.. ఈ రూలింగ్ రద్దు చేయాలని పిటిషన్లోవిజ్ఞప్తి చేశారు.. ఈ రూలింగ్ ఏపీ పేమెంట్ ఆఫ్ సాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ చట్టం లో సెక్షన్ 12బీ కి విరుద్ధమని ప్రకటించాలని పిటిషన్లో పేర్కొన్నారు. అసెంబ్లీ వ్యవహారాల కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శికి తనను ప్రతిపక్ష నేతగా హోదా కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది.

## పరువు నష్టం నేరంకాదు..

### మార్పులు అవసరం: సుప్రీంకోర్టు

పరువు నష్టం చట్టాన్ని నేరరహితంగా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రముఖ న్యూస్ పోర్టల్ 'ది వైర్' సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సందర్భంగా ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

'ది వైర్' న్యూస్ పోర్టల్‌లో ప్రచురితమైన కొన్ని కథనాలు తన ప్రతిష్ఠకు భంగం కలిగించాయని ఆరోపిస్తూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) మాజీ ప్రొఫెసర్ అమితా సింగ్ క్రిమినల్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసులో 'ఫౌండేషన్ ఫర్ ఇండిపెండెంట్ జర్నలిజం' (ది వైర్ మాతృసంస్థ), దాని ఎడిటర్ అజోయ్ ఆశీర్వాద్‌లకు జారీ అయిన నోటీసులను రద్దు చేయాలని కోరుతూ వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. క్రిమినల్ పరువు నష్టం చట్టానికి సంబంధించిన ఇదే అంశంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లు కూడా సర్వోన్నత న్యాయస్థానంలో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఆయన వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈ తాజా పిటిషన్‌ను కూడా పాత పిటిషన్లతో కలిపి విచారిస్తామని స్పష్టం చేసింది.

## టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట

- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించిన హైకోర్టు
- తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్ 1 వివాదంపై హైకోర్టు డివిజనల్ బెంచ్ సంచలన తీర్పు వెలువరించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 15కు వాయిదా వేసింది. గ్రూప్ 1 పరీక్షపై అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ విచారించింది. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. దీనిపై టీజీపీఎస్సీ హైకోర్టులో అప్పీల్ చేయగా డివిజనల్ బెంచ్ ఈ రోజు విచారించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

(మొదటి పేజి తరువాయి)

సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమావేశమయ్యారు.

స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలంటే పోలీసు, పోలింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో అవసరం అవుతారని, అంత మొత్తం లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ వద్ద లేరని కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదించారు. తమ వద్ద ఉన్న సిబ్బంది ఆధారంగా రెండు, మూడు విడతల్లో పోలింగ్?నిర్వహించాలని కోరారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని చిన్న జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా.. సమస్యాత్మక గ్రామాలు, మండలాలు ఉన్న జిల్లాల కలెక్టర్లు మాత్రం మూడు విడతల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని నివేదించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తి కరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం జరిగిన రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు గోప్యంగా ఉంచారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీచేసిన అనంతరమే రిజర్వేషన్ల ప్రక్రియకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ, బుధ, లేక గురువారం విడుదల చేయనుంది.

మరోసారి ప్రభుత్వంతో సంప్రదించి ఎన్ని విడుతల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకొనున్నారు.అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ నెల 29న షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది, అక్టోబర్ రెండో వారంలో ఫస్ట్ విడత నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించింది, నవంబర్ 10 కల్లా సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

### ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు







**తిరుమల,సెప్టెంబర్24(ఆర్‌ఎన్‌ఎ:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం ధ్వజారోహణం వైభవంగా జరిగింది. బుధవారం సాయంత్రం మీనలగ్నంలో ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ నిర్వహించిన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి తొమ్మిది గంటలకు నిర్వహించే పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహన సేవలు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన తొలి ధర్మకర్తల మండలి హయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు తితిదే సిద్ధమైంది. ఉత్సవాలను పురస్కరించుకుని సీఎం చంద్రబాబు దంపతులు ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు- వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి అతిథి గృహం వద్ద చంద్రబాబు, లోకేశ్‌కు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ స్వాగతం పలికారు. ఈరోజు రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న చంద్రబాబు.. 25న ఉదయం 9.10కి వెంకటాద్రి నిలయానికి చేరుకుని ఏఐ ఇంటిగ్రే-టె-డ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితరాలను ప్రారంభిస్తారు. 9.50 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి తిరుపతి చేరుకుంటారు. అనంతరం 10.40కి తిరుగు ప్రయాణమవుతారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

గురువారం 25 సెప్టెంబర్ 2025

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## -బిజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెపి వేములవాడ నియోజకవర్గ నాయకులు, కోడిపెల్లి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. బీజేపీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా సేవాభావం కలిగిన పార్టీ అని అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశ ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు మాల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్రావు, బీజేవైయం మండల అధ్యక్షులు ఆరె శివ, బూత్ అధ్యక్షులు రాజేష్, కమలాకర్, మహేష్, సీనియర్ నాయకులు కాసోజి ప్రతాప్, సురికంటి రాజారెడ్డి, ఉత్కమ్ విష్ణు, భూపతి, మొండన్న, శ్రీహరి, లక్ష్మీరాజం, వినోద్, దివాకర్, తిరుపతి, లక్ష్మినర్సయ్య, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యం

## మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి -పలు వార్డులలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై అవగాహన







**తాండూరు సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతంగా జీవిస్తామని తాండూర్ మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని 1,24 వ వార్డులో తడి చెత్త పొడి చెత్త , ప్లాస్టిక్ నివారణ ఇంటి పరిసరాల పరిశుభ్రత పై వార్డు ప్రజలకు మున్సిపల్ కమిషనర్ యాదగిరి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు తమ ఇంటి ని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తమ సిబ్బంది వస్తే చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించాలని అన్నారు. మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. అంతకు ముందు స్వచ్ఛతహి సేవ పై ప్రతిజ్ఞా ను చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ ఈ మణిపాల్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానిటేషన్ అధికారులు ఉమేష్ కుమార్ పటేల్, వెంకటయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్, టిఎంసి రాజేంద్రప్రసాద్, వాట్ ఆఫీసర్ శ్రీనివాస్, జవాన్లు శ్రీనివాస్, అశోక్, బాలు, రవి,వెంకటయ్య, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆల్మాయిపేట గ్రామంలో రాజన్న యువసేన ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా

# శ్రీ దుర్గా మాత భవాని విగ్రహ ప్రతిష్ట



**(సంగారెడ్డి జిల్లా ఆందోల్ సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్ )** ఆందోల్ నియోజకవర్గం లోని అల్మాయిపేట్ గ్రామంలో శరన్నవ రాత్రులు పురస్కరించుకుని శ్రీ దుర్గా భవాని విగ్రహ ప్రతిష్ట మొట్టమొదటి సారిగా రాజన్న యువసేన ఆధ్వర్యంలో నిర్వహించ తలపెడుతూ అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా భవాని అమ్మవారి నవరాత్రులు పూజలు చేస్తూ చిన్నలు పెద్దలు కుల మతాలకు అతీతంగా అమ్మవారి యొక్క ఆశీస్సులు అందరిపై ఉంచి అందరిని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఉండేలా ఈ యొక్క నవరాత్రులకు అందరూ సహకరించి విజయవంతమై దిశగా అందరూ ఉండాలని అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి ఆశీస్సులు మా అందరిపై ఉంచాలని రాజన్న యువసేన నాయకులు కోరుకున్నారు

# దూరదర్శన్ జిల్లా రిపోర్టర్ పటేల్ నరేందర్ కి సన్మానం

## సన్మానించిన తాండూరు మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి, - స్వచ్ఛత హే సేవ ప్రోగ్రాం ప్రోత్సాహం నేపథ్యంలో



**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)** వికారాబాద్ జిల్లా దూరదర్శన్ జిల్లా రిపోర్టర్ పటేల్ నరేందర్ నీ తాండూర్ మున్సిపల్ కమీషనర్ బి. యాదగిరి, చిరు సన్మానం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలను ప్రతి మున్సిపాలిటీలలో ప్రతి సంవత్సరం ఆహ్వాన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొంది ఇందులో భాగంగా బుధవారం తాండూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని 24, ఒకటవ వార్డులో స్వచ్ఛతా హే సేవ కార్యక్రమం పై ప్రజలకు ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయాలని అలాగే ప్రతిజ్ఞ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను వెన్నంటు ఉంటూ కార్యక్రమాలను ప్రోత్సహించేస్తూ కార్యక్రమాన్ని కవరేజ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రసార భారతిలో తాండూర్ మున్సిపల్ కార్యక్రమాలను ప్రసారం చేయిస్తున్న వికారాబాద్ జిల్లా రిపోర్టర్ నరేందర్ ను తాండూర్ మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ ఈ మణిపాల్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానిటేషన్ అధికారులు ఉమేష్ కుమార్ పటేల్, వెంకటయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్, టిఎంసి రాజేంద్రప్రసాద్, వాట్ ఆఫీసర్ శ్రీనివాస్, జవాన్లు శ్రీనివాస్, అశోక్, బాలు, రవి,వెంకటయ్య, స్వచ్ఛతాహి సేవ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, జవాన్లు శ్రీనివాస్,బాలు,రవి నాయక్, అశోక్, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఖరీఫ్ వరి ధాన్యాల సేకరణ గురించి అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్



**మెదక్ జిల్లా సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్ )** 2025-26 ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు అధికార యంత్రాంగం సంసిద్ధుల అవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.అక్టోబర్ మొదటి వారం నుంచి ఖరీఫ్ వరి ధాన్యాన్ని సేకరించుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో 2025- 26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణ సన్నద్ధతపై జిల్లా సేకరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ%ొ%గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక ద్వారా కొనుగోలు ప్రక్రియ జిల్లాలో కొనసాగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు 2,389 రూపాయలను, సాధారణ రకానికి క్వింటాకు 2,369 రూపాయలను కనీస మద్దతు ధరగా నిర్ణయించినట్లు చెప్పారు.. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఖరీఫ్ లో 04 లక్షల 23 వేల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి కానుందని చెప్పారు. మిల్లులు సిద్ధంగా ఉన్నాయని సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. మిల్లుల టాగింగ్, తనిఖీ పై దృష్టి సారించాలన్నారు. ధాన్యం తరలించే వాహనాలన్నిటికి జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు.ధాన్యం తరలించే విషయంలో లారీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గోతాముల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గత సీజన్లో మిల్లులకు 5,67,841 మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా, 3,82,502 మెట్రిక్ టన్నుల %జవీ=% బియ్యం మాత్రమే వారి నుంచి వచ్చిందని, ఇంకా 1,58,497 మెట్రిక్ టన్నుల %జవీ=% బియ్యం రావాల్సి ఉందని దీనిని త్వరితగతిన రికవరీ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,ఏడి అగ్రికల్చర్ దేవ్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారి, సుధాకర్ రవాణా శాఖ అధికారి, వెంకన్న కో-ఆపరేటివ్ అధికారి కరుణాకర్ జిల్లా పౌర సరఫరాల అధికారి, నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, అడిషనల్ డిఆర్డిఓ, సరస్వతి మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్తదితరులు ఉన్నారు.

# గుత్తిలో పవన్ కళ్యాణ్ అభిమానులు సంబరాలు



**గుత్తి సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓ జి సినిమా మూవీ రిలీజ్ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమానులు డాన్సులు వేశారు బాబుల కే బాబు పవన్ కళ్యాణ్ బాబు నినాదాలు చేశారు తాడిపత్రి రోడ్ లో నుంచి రాజీవ్ గాంధీ సర్కిల్ గాంధీ చౌక్ మీదుగా కె పి ఎస్ థియేటర్ వరకు బైక్ ర్యాలీగా నిర్వహించారు పవన్ కళ్యాణ్ అభిమానులు పటేల్ సురేష్ చిన్న వెంకటేష్ బోయ గడ్డ బ్రహ్మయ్య అశ్వత్ నాగప్ప మిద్దె ఓబులేసు సత్య మురళి నాయక్ రమేష్ నాయక్ లాలు రమేష్ రంగా భాష ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కార్తీక మాసం నందు శ్రీకృష్ణ కాలచక్ర యాగనిర్వహణ



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 24,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వాముల మహా యాగ సందర్శనార్థం ఎమ్మిగనూరు పట్టణము నందలి వీవర్స్ కాలనీ గ్రౌండ్ ను పరిశీలించారు. మాజీ శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మర్యాదపూర్వకంగా శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వాములవారిని వివర్స్ కాలనీ గ్రౌండ్ నందు కలుసుకొని మహా యాగమునకు సంబంధించిన అంశాలపై స్వామి గారితో చర్చలు జరిపి, కార్తీక మాసం నందు జరుగు, శ్రీకృష్ణ కాలచక్ర మహాయాగం సంపూర్ణంగా పరిపూర్ణంగా విజయవంతం కావాలని, మాజీ శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తన సహకారం మహాయాగమునకు అందజేస్తామని తెలియజేశారు. సర్వ మానవ కళ్యాణార్థం ప్రజా శ్రేయస్సు యశస్సు ఆరోగ్య క్షేమ పీడిత ప్రజల కోసం ఈ మహా యాగం నిర్వహిస్తున్నామని, సకల సౌభాగ్యాలతో విశ్వ మానవులు, ఆయురారోగ్య సంపదలతో, ఆనందమయ జీవనం గడపాలని ఈ మహా యాగం నిర్వహిస్తున్నామని శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వాములవారు తెలిపారు. శ్రీకృష్ణ జ్యోతి కాలచక్రయాగ సమితి సభ్యులు, సత్యనారాయణ రెడ్డి, మాచాని వెంకటేష్, మాచాని నాగరాజ్, మాచాని లక్ష్మిరెడ్డి, కె ఆర్ నటరాజ్ రెడ్డి, కే శ్రీనాథ్ రెడ్డి, కెఆర్ ప్రభాకర్ రెడ్డి, కె.పి ఈరన్న, కే పి శేషయ్య శెట్టి, బైలుప్పల షఫీయుల్లా, కామలే గణేష్, మాచాని సోమేశ్, మరియాని రాజు, హరి ప్రసాద్ శెట్టి, చెరుకు రమేష్ శెట్టి, నాగ కుమార్ శెట్టి, జనార్ధన శెట్టి, మాణిక్య రెడ్డి, ప్రసన్న వెంకటేష్, ఈ మహా యాగమునకు సారదులుగా వ్యవహరిస్తున్నారు...

# తెలుగు గంగ ఈఈ లపై చర్యలేవి ?

## :-జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల. నాగరాజు ఆరోపణ



**పాములపాడు సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్:** -తెలుగు గంగ ఈఈ లపై చర్య లేవి అని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆరోపించారు. ఈ సందర్భంగా లింగాల నాగరాజు మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు పనుల నిమిత్తం పిఎస్ కే కంపెనీ వారు జుపాడుబంగ్లా మండలంలోని పోతులపాడు మొదులుకొని పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామం వరకు ఉన్నటువంటి తెలుగు గంగ బిలుకును నందికొట్కూరు నుండి ఆత్మకూరు వరకు దాదాపు మీటరు ఎత్తున తరలించడానికి తెలుగు గంగ అధికారులతో లక్ష అరవై ఆరువేలు క్యూబిక్ మీటర్లు అనుమతి తీసుకొని మూడు లక్షల క్యూబిక్ మీటర్లు అక్రమంగా తరలించిన గతంలో ఉన్న తెలుగు ఈఈ లు చూసి చూడనట్లుగా వ్యవహరించాడని ఆయన అన్నారు. కొత్తగా వచ్చిన ఈఈ లు కూడా బిల్కును తరలిస్తున్న నియంత్రించడంలో విఫలమయ్యాడని గతంలో వరదలు వచ్చి తెలుగుగంగ బిల్కు అక్కడక్కడ గ్యాపులు ఉండడం వలన వరదలు వచ్చి బన్నూరు, కృష్ణారావు పేట, పాములపాడు, ఎర్రగూడూరు, వేంపెంట గ్రామాలు మునకకు గురయ్యాయని భవిష్యత్తులో వరదలు వస్తే ఈ బిలుకు తోలినందుకు మరింత భారీ నష్టం జరిగే అవకాశం ఉందని ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన పీజిఆర్ఎస్ లో తెలుగు గంగ బిలుకును అక్రమంగా తరలించిన దానిపై విచారించి గతంలో ఉన్న తెలుగుగంగ ఈఈ పై ప్రస్తుతం ఉన్న ఈఈ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి విచారణ చేపట్టలేదని విచారణ చేపడితే గతంలో ఉన్న ఈఈ లు ప్రస్తుతం ఉన్న ఈఈ ల బాగోతం బయటపడుతుందని ఆయన అన్నారు. ఈఈ కి సహకరించిన ఏ ఈలపై, ఏడీలపై వెంటనే విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఈ విషయంపై లోకయుక్త మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన హెచ్చరించారు.

# డప్పు కళాకారుల ధ్రువీకరణ పత్రం కొరకు కుప్పం తాసిల్దార్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు...





**శాంతిపురం సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)** కుప్పం మండలం దీకేపల్లి స్థానిక డప్పు కళాకారులు లితమ కళారంగాన్ని కొనసాగించడానికి ప్రభుత్వ గుర్తింపు అవసరమని కోరుతూ డీకే పల్లి ఎస్సీ కాలనీ ప్రజలు, ఎంఆర్పిఎస్ నాయకులతో కలిసి తాసిల్దార్ గారికి ధ్రువీకరణ పత్రం కొరకు అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు రాజ్ కుమార్, మురుగేష్ సంయుక్తంగా మాట్లాడుతూ %“డప్పు మన సంప్రదాయ జానపద కళ. పల్లెల్లో, పండుగల్లో, వేడుకల్లో డప్పు వినిపించకుండా జరగదని చెప్పవచ్చు. అయితే ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు పొందాలంటే అధికారిక ధ్రువీకరణ అవసరం. అందుకే ఈరోజు మేము తాసిల్దార్ గారికి అర్జీ సమర్పించాము” అని తెలిపారు.అనంతరం తాసిల్దార్ గారు ఈ అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా సమగ్ర పరిశీలన జరిపి, అర్హులైన కళాకారులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీకేపల్లి ఎస్సీ కాలనీ మునికృష్ణ, మునియప్ప, రామప్ప, నరసింహులు, నాగప్ప, జైపాల్, అల్లప్ప, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దసరా మహోత్సవాలు

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** విజయవాడలో దసరా మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఎంపీ అంబికా కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు, నైవేద్యాలు, అభిషేకాలు సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. దేవాలయాల్లో ఉత్సవాల్లో భాగంగానే బుధవారం కనకదుర్గ అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎంపీ అంబికాకు తీర్థప్రసాదాలు అందజేశారు. దసరా మహోత్సవాల సందర్భంగా ప్రతీ ఏడాది శరన్నవరాత్రుల్లో అమ్మవారు వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనమిస్తారన్నారు. అన్నపూర్ణాదేవి రూపంలో దర్శనం ఇవ్వడం ద్వారా భక్తులందరికీ శాంతి, ఐశ్వర్యం, సిరిసంపదలను ప్రసాదిస్తారని విశ్వాసమని తెలియజేశారు. అమ్మవారి కరుణ కటాక్షాలు భక్తులందరిపైఎల్లప్పుడూ ఉండాలని ఎంపీ అంబిక కోరారు.

# నియోజకవర్గంలో రోడ్ల సమస్యలను పరిష్కరించండి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విజ్ఞప్తి**

**ప్రజల ఇబ్బంది దృష్ట్యా చాలా చోట్ల రోడ్లు నిర్మించాల్సి ఉందన్న సునీతమ్మ**

**మొత్తం రూ. 150 కోట్లు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే సునీతమ్మ**



**అనంతపురం రాప్తాడు, సెప్టెంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన సమావేశాల్లో జీరో అవర్లో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే చాలా చోట్ల రోడ్ల సమస్యలు లేకుండా చేసినప్పటికీ ఇంకా కొన్ని రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. అనంతపురం సమీపంలోని టమోటా మండీల దగ్గర నుంచి వయా కనగానపల్లి మీదుగా చిగురచెట్టు వరకు, తగరకుంట నుంచి ఎగువపల్లి, తగరకుంట నుంచి నూతిమడుగు, ఈనాడు ఆఫీస్ దగ్గర నుంచి చిగిచర్ల వరకు ఉన్న ప్రధాన రోడ్లు వేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా యాలేరు తగరకుంట గ్రామాల మధ్యలో ఓపెన్ చేసిన రోడ్డు పనులు ప్రస్తుతం ప్రారంభించామన్నారు. ఇంకనూ సుమారుగా 15 కిలోమీటర్ల రోడ్డు పనులు నిధులు లేక ఆపాల్సి వస్తోందన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు సౌకర్యం కోసం, నియోజకవర్గంలోని ఇతర రోడ్ల నిర్మాణాలకు సుమారు రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బంది దృష్ట్యా దీనిని వెంటనే పరిగణలోకి తీసుకోవాలన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన పీవీ కేకే చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి, డీఈఓ ప్రసాద్ బాబు



**అనంతపురం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):** మెగా డీఎస్సీలో ఇటీవల అనంతపురం ఉమ్మడిజిల్లా నుంచి 755 మంది ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులకు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, డీఈఓ ప్రసాద్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అందులో భాగంగానే పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే కౌన్సిలింగ్ లో సెలెక్ట్ అయిన నూతన ఉపాధ్యాయులు పోస్టుల అర్హత పత్రాలను తీసుకునేందుకు బుధవారం విజయవాడకు వెళ్ళనున్నారు. అనంతపురం నుంచి విజయవాడకు బయలుదేరిన ఆర్టీసీ బస్సులను వివి కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, డీఈఓ ప్రసాద్ , విద్యాశాఖ అధికారులు జెండా ఊపి ప్రారంభించారు.

## చౌక ధరల దుకాణ డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ

**-జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు పాత ఈ-పాస్ మిషన్ల స్థానంలో అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఆత్మకూరు, కూడేరు, గార్లదిన్నె మండలాలకు సంబంధించిన చౌక ధరల దుకాణ డీలర్లకు కొత్త ఈ పాస్ మిషన్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు.

**ఈ-పాస్ మిషన్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ**

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆండ్రాయిడ్ మైక్రో కంట్రోలర్ ఆధారిత, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ గుర్తింపు, టచ్ స్క్రీన్ ఇంటర్ ఫేస్ డేటా ప్రాసెసింగ్ కలిగిన ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, ఖచ్చితమైన సేవలు మరియు ప్రతి లావాదేవి రియల్ టైంలో నమోదు అవుతుందన్నారు. జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్లు 27వ తేదీలోగా అందజేసి అందుకు సంబంధించిన శిక్షణను అందరు డీలర్లకు ఇవ్వాలని విజన్ టెక్ ఇంజినీర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని అందరు తహసీల్దార్లు, పౌరసరఫరాల డిప్యూటి తహసీల్దార్లు వారి వారి మండలాలలో క్రొత్త ఈ-పాస్ మిషన్ల పంపిణీ కార్యక్రమమును పర్యవేక్షించడం చేయాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**-ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**





**అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):** పశ్చిమ గోదావరి జిల్లాలోని ముత్యాలపల్లిలో శ్రీ బండి ముత్యాలమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలంలోని పి.ఎం.లంక గ్రామాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత తీసుకున్నారు. ఆ గ్రామాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం సందర్శించారు. పి.ఎం.లంక గ్రామంలోని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి కేశవ్ అధికారులను కోరారు.ముందుగా గ్రామానికి చేరుకున్న మంత్రికి కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని బీచ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, గ్రామ ప్రజలతో సమావేశమై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అయితే ఇకనుంచి జిల్లాలో పి.ఎం.లంక గ్రామం అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంటుందని తెలియజేశారు.

# అత్యంత విశ్వసనీయ సంస్థ ఆర్డిటి

**-56 సం నుండి 4000గ్రామాలు సేవలందిస్తుంది - దళిత సంఘాల నాయకులు ధర్నా**

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 24, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని మల్లెల (గ్రూప్స్, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ, మరియు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు అధ్యక్షతన సేవ్ ఆర్డిటి అనే కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎమ్మార్వో కి ఆర్డిటిని కాపాడండి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లెల గ్రూప్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు , జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల , జిల్లా కార్యదర్శి గర్జి హనుమన్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగినేటి నరసన్న , వికలాంగుల హక్కుల రాష్ట్ర నాయకులు బీసీ నాగరాజు లు మాట్లాడుతూ, కుల మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకతీతంగా సామాజిక సేవ చేసే సంస్థలలో అత్యంత విశ్వసనీయమైన సంస్థ ఆర్డిటి సంస్థ. ఈ సంస్థను 1969 వ సంవత్సరంలో విన్సెంట్ ఫెర్రర్ స్థాపించడం జరిగింది. ఈ సమస్త యొక్క ముఖ్య




ఉద్దేశం గ్రామీణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం పనిచేయడం. ఆర్డిటి అనేది పేద దళిత వికలాంగ మహిళ రైతు వర్గాల ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఆర్డిటి అనేది గత 56 సంవత్సరాల నుండి కుల మతాలకతీతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో సుమారుగా 3800-4000 గ్రామాలలో సేవలందిస్తుంది. అంతేకాదు సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు అనేక రకాలుగా విద్య పరంగా, వైద్య పరంగా, వ్యవసాయపరంగా, వ్యాపార పరంగా గృహ నిర్మాణ పరంగా వృత్తిపరంగా స్పోర్ట్స్ పరంగా ఇలా అనేక రకాలుగా లబ్ధి పొందాయి ఐదు లక్షల కుటుంబాలు. ఇలాంటి అత్యంత విశ్వసనీయ సంస్థకు ప్రస్తుతం ఎఫ్ సి ఆర్ ఏ చట్టం ద్వారా కొన్ని సమస్యలు సవాలు ఎదురయ్యాయి. ఈ ఎఫ్ సి ఆర్ ఏ( ఎఫ్ సి ఆర్ ఏ) చట్టం భారతదేశంలోని విదేశీ ఫండ్స్ పొందే వ్యక్తులు, సంస్థలు, ఎన్జీవోస్ మొదలైన వాటిని నియంత్రణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అమలుపరిచే చట్టమే ఎఫ్ సి ఆర్ ఏ అయితే ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్నటువంటి, ఎఫ్ సి ఆర్ ఏ నిబంధనల ప్రకారం ఆర్డిటి సంస్థకు ఏకకాలంలో అనుమతులు లభించే విధంగా చర్యలు తీసుకుని సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు మొదలగు వారు పాల్గొన్నారు.

# సమాజ సేవతోనే వ్యక్తిత్వ వికాసం

**మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ**

**సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే.ఎల్.సుబ్రహ్మణ్యం - ఘనంగా ఎన్ఎస్ఎస్ డే సెలబ్రేషన్స్**

**అనంతపురం వైద్య, సెప్టెంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని మెడికల్ కళాశాలలో సుశ్రుత ఏసి ఆడిటోరియంలో 56 వ ఎన్ ఎస్ ఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని, మెడికల్ కళాశాల 25 వ సిల్వర్ జూబ్లీ ఎన్ ఎస్ ఎస్ డే సెలబ్రేషన్స్ ను ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ శ్రీ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజానికి సేవ చేయడం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని, క్రమశిక్షణను, మంచి మానవ సంబంధాలను కలిగి ఉండేలా విద్యార్థులు తయారవుతారని, ప్రపంచంలో మార్పు రావాలంటే ఆ మార్పు మనతోనే ప్రారంభం అవ్వాలని తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సుపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారత దేశంలో ఒకే మెడికల్ కళాశాలలో రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్ లు ఉండడం, భారతదేశంలోనే ఎన్ ఎస్ ఎస్ లో రాష్ట్రపతి అవార్డు సాధించిన ఏకైక వైద్య కళాశాలగా అనంతపురం వైద్య కళాశాల గుర్తింపు పొందిందని తెలియజేశారు. అనంతరం50 మందికి పైగా విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి అనేక అవార్డులను సొంతం చేసుకున్నారని ఇది అనంత వైద్య కళాశాలకే గర్వకారణమని తెలిపారు. అనంతరం 2024- 25 సంవత్సరానికి గాను ఎన్ఎస్ఎస్ లో ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా అవార్డు పొందిన





డెర్మటాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని డాక్టర్ మచాని నిహారిక, రేడియాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని డాక్టర్ డి రజిత, హౌస్ సర్జన్ మహమ్మద్ సిఫారత్, 2021 వ బ్యాచ్ కు చెందిన ప్రతిమ యాదవ్, పి ఆర్ శ్రీ చరిత, వాల్మీకి సాయి విష్ణు ప్రియ, అభినవ్, ధర్మవరం సాయికిరణ్ రెడ్డి, వీర మంజునాథ్ రెడ్డి, తరుణ్ నాయక్, 2022 వ బ్యాచ్ కు చెందిన ఏజీ పరిణిత సాయి, హర్ష శ్రీ విష్ణు, చందన రెడ్డి, ధీరజ్ రెడ్డి, బద్రి గీతేష్, శ్రీ సాయి, ఓరుగంటి నిత్య శ్రీ, కె ఎస్ ముస్కాన్, బదామి ప్రీతం లను సర్టిఫికెట్, మెడల్,జ్ఞాపిక తో సత్కరించారు. ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ సుబ్రహ్మణ్యం,వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య షారోన్ సోనియా,ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ ఎం శంకర్, ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ బెనెడిక్ట్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన గోపీచంద్ లను శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. సుమారు 18 సంవత్సరాల పాటు ఎన్ఎస్ఎస్ లో సేవలందించి అనంత వైద్య కళాశాలకు రాష్ట్రపతి అవార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఈనెల 30న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా 2022 వ బ్యాచ్ వైద్య విద్యార్థులు జ్ఞాపిక, శాలువా, తన ఛాయాచిత్ర జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ సరళ, సూపర్ స్పెషాలిటీ కార్డియాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ చంద్ర బోస్ , డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ చైతన్య, డాక్టర్ పునర్జీవన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు వరం మెగా డీఎస్సీ

**మెగా డీఎస్సీ -2025 లో ప్రతిభ కనబరిచిన వారు ఉద్యోగ నియామక పత్రాలను తీసుకునేందుకు అమరావతికి పయనం**

**మా జీవితాలు మారాయంటూ అభ్యర్థుల ఆనందోత్సవాలు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు**

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మెగా డీఎస్సీ -2025 ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయడం నిరుద్యోగులకు వరంగా మారింది. మెగా డీఎస్సీ -2025 ద్వారా జిల్లాలో నిరుద్యోగుల జీవితాలు మారాయి. ఈనెల 25వ తేదీన అమరావతిలో మెగా డీఎస్సీ - 2025లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించేందుకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుండగా, అందుకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జిల్లా నుంచి 45 బస్సులు ఏర్పాటు చేశారు. అందులో అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులు, విద్యా శాఖ అధికారులు మొత్తం 2,100 మంది వరకు అమరావతికి వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని పీవీకేకే కళాశాల నుంచి బుధవారం అమరావతికి బస్సులు బయలుదేరడం జరిగింది. అనంతపురం నుంచి గుత్తి, డోన్, కర్నూలు, దోర్నాల, నరసరావుపేట మీదుగా గుంటూరు చేరుకునేలా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేశామని డిఈఓ ప్రసాద్ బాబు తెలిపారు. డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు సజావుగా అమరావతికి వెళ్లి మెగా డీఎస్సీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి అనంతపురం వచ్చేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు తమ అభిప్రాయాలను తెలియజేశారు.

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**కోడూరు శ్రావణి, చెర్లోపల్లి గ్రామం, రామగిరి మండలం, డీఎస్సీలో 32వ ర్యాంక్**



నేను నాలుగు సంవత్సరాల నుంచి డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నాను. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే త్వరగా మెగా డీఎస్సీ వదిలారు. తాము ఆలస్యం అవుతుందని భావించాం, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేసి టీచర్ పోస్టులను భర్తీ చేశారు. నేను డీఎస్సీలో 32వ ర్యాంక్ సాధించాను. నేను సింగల్ పేరెంట్ ని. మాలాంటి నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పించారు. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

### నిరుద్యోగుల జీవితాలు మారాయి

**కే.విక్టర్ డానియల్, అనంతపురం, స్కూల్ అసిస్టెంట్, డీఎస్సీలో 309 వ ర్యాంక్**



నేను 25 ఏళ్లుగా ఫోటో జర్నలిస్ట్ గా పని చేశాను. అయితే రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు వయస్సు పెంచడం ద్వారా నాకు మెగా డీఎస్సీ రాసే అవకాశం లభించింది. ఆరు నెలలుగా నేను డీఎస్సీకి ప్రిపేర్ అయ్యాను. డీఎస్సీలో 309 వ ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్ట్ సాధించాను. డీఎస్సీలో ఎంపిక కావడంతో కుటుంబ పోషణకు ఇబ్బంది లేకుండా పోయింది. మాలాంటి నిరుద్యోగుల జీవితాలు మారాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం తీసుకునేందుకు అమరావతికి వెళుతున్నాను. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## మెగా డీఎస్సీ నిర్వహించడం సంతోషకరం

**జె.కృపా నాయుడు, డీఎస్సీలో 192వ ర్యాంక్, మల్లేనిపల్లి గ్రామం, పెద్దవడుగూరు మండలం, అనంతపురం జిల్లా**



నాకు తల్లిదండ్రులు లేరు. మా అన్నయ్య నన్ను చదివించారు. నేను డీఎస్సీ లో 192 ర్యాంకు సాధించగా, ఎస్.జి.టి వచ్చింది. ఇంతకుముందు 2015లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా నాకు ప్రతిభా అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ఉద్యోగ నియామక పత్రం తీసుకుంటున్నాను. ఇందుకు చాలా ఆనందంగా ఉంది. 27 ఏళ్ల చిన్న వయసులోనే నాకు ఉద్యోగం రావడం పట్ల చాలా సంతోషంగా ఉంది. మాలాంటి నిరుద్యోగ యువతకు శాశ్వతంగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

ప్రజా రిపబ్లిక్ – ప్రతి అక్షరం ప్రజల కోసం – RNI No.:2023/87888
బుధవారం 24 సెప్టెంబర్ 2025

## భక్తుల సమస్యలకి వెంటనే పరిష్కారం... కలెక్టర్ లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్24 (రిపబ్లిక్ న్యూస్)** భక్తులతో మమేకమవుతూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటూ సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కారంభక్తుల మన్ననలు పొందుతున్న జిల్లా కలెక్టర్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ స్వయంగా క్యూలైన్లలో నడుస్తూ పరిశీలిస్తున్నారు. భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ, "ఏవైనాఇబ్బందులు ఉన్నాయా?" అని అడిగి,వచ్చిన సమస్యలను వెంటనే అధికారు లతో పరిష్కరింపజేస్తున్నారు.ప్రత్యేకంగాదర్శనానికి వేచి చూసే సమయం తగ్గించడం, లడ్డు ప్రసాదాల విక్రయ కేంద్రాల్లో రద్దీ నివారణ, అన్నప్రసాదం కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం కల్పించడం వంటి అంశాలపై దృష్టి సారించారు. 36 సెక్టార్లలో వందలాది సిబ్బంది సమన్వయంతో పనిచేస్తుండగా, రాష్ట్ర పండుగగా జరిగే ఈ శరన్నవ రాత్రి ఉత్సవాలను ప్రతి భక్తుడు సంతృప్తిగా, చిరస్మర ణీయంగా అనుభవించేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటుండటం విశేషం.

## అమ్మవారి దర్శనంలో ఆధ్యాత్మిక తృప్తి

### - అన్నప్రసాదం నాణ్యతపై జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్24 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలే కాకుండా తెలంగాణ, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివస్తున్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక వాతావరణంలో సంతృప్తికరంగా దర్శనం కల్పించేలా చేసిన ఏర్పాట్లు విజయవంతమవు తున్నాయి.
అమృతతుల్యమైన అన్నప్రసాదం అందించడంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్నప్రసాదం తయారీ, పంపిణీపై తనిఖీలు నిర్వహించారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితు ల్లోనూ రాజీ పడవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అన్నపూర్ణాదేవిగా వైష్ణవి మాత



**చౌడేపల్లి సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రులలో మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం రంగురంగు పూలతో అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. తిరుపతి పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈరోజు ఉ బయదారులుగా తిరుపతికి చెందిన హనుమంత ప్రసాద్ ధర్మపత్ని భారతీ, కదిరేపల్లి కి చెందిన జయకుమార్ ధర్మపత్ని మంజుల గా వ్యవహరించారు. హనుమంతప్రసాద్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్థానిక ఎన్నికల్లో మాదిగలకు అధిక ప్రాతినిధ్యం కల్పించాలి

### మాదిగ సంఘాల డిమాండ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
పుల్కాల్ ,చౌటకూర్,మండలంలో భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఉమ్మడి పుల్కల్ మండల మాదిగా నాయకులు డిమాండ్ చేశారు రాబోయే ఎన్నికల్లో జరిగే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మాదిగలకు జనాభాకు అనుగుణంగా అత్యధిక స్థానాలు అన్ని పార్టీలు కేటాయించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ మండలంలో ఎస్సీ జనాభా లో అత్యధిక శాతం మాదిగలు ఉన్నారు అని మా జనాభాకు తగ్గట్టు స్థానాలు కేటాయించాల్సిన బాధ్యత అన్ని పార్టీలకు ఉందని అన్నారు గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో మాదిగలకు అన్యాయమే జరిగింది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు మాదిగలను విస్మరిస్తే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏర్పుల కృష్ణ, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ మెంబర్ కాశపాగ ఇమ్మయ్య, పుల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బచ్చమొల్ల ఉదయ్ కుమార్, ఎర్రోళ్ల పోచయ్య బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ భూమక్కల లింగయ్య, ఇసోసిపేట గ్రామ ఉపాధ్యక్షుడు, శివనోళ్ల గణపతి, కాంగ్రెస్ నాయకులు డప్పు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

## అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ పడి తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు కార్పోరేట్ వైద్యం అందించాలి

**పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదం**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్**

**బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన సిఐటియు నాయకులు**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25రిపబ్లిక్ న్యూస్**సదాశివపేట మండలం సిద్ధాపూర్ లో గల అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ లీకై నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడి సంగారెడ్డిలోని బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.. ఈ ఘటన తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయవాది సుభాష్ సిఐటియు నాయకులు వంశీ బాలాజీ హాస్పిటల్ లో కార్మికులను పరామర్శించారు.. డాక్టర్ శ్రీధర్ గాయపడిన కార్మికులను చూసి వారి పరిస్థితిని బట్టి హైదరాబాద్ తరలించాలని సూచించారు..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ గాయపడిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.. యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగి కార్మికులు తీవ్ర గాయాల పాలైనారని అన్నారు.. గాయపడ్డ కార్మికులు శివారెడ్డి శ్రీనివాస్ దివాకర్ సింహాచలం వీరిలో ముగ్గురికి ముఖము చేతులు కాళ్ళు శరీర భాగాలు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులను కార్పొరేట్ హాస్పిటల్ తరలించాలని, ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు లేనిపక్షంలో పరిశ్రమ ఆందోళన చేపడతామని హెచ్చరించారు..

## కాంద్రపాడు గ్రామంలో చిరంజీవి రిత్వికరెడ్డికి వైఎస్ఆర్‌సీపీ నాయకుల ఆశీర్వాదం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్24 (రిపబ్లిక్ న్యూస్)**
కాంద్రపాడు గ్రామంలో పార్టీ నాయకులు, మాజీ శాసన సభ్యులు, జిల్లా అధ్యక్షులు మరియు ఇతర కీలక నాయకులు నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవి రిత్వికరెడ్డి కి ఆశీర్వాదాలు తెలిపారు. డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, దేవినేని అవినాష్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తన్నీరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పార్వతీదేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ



**చౌడేపల్లి సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు పార్వతీదేవిగా కొలువు తీరారు. ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారిని పార్వతీదేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి, సుగుణ, సోమల రామచంద్రయ్య ,కృష్ణవేణి బెంగళూరు ప్రసాద్, చిక్కబల్లాపూర్ మమత, రాఘవేంద్ర ,కడప రామాపురం, చంద్రశేఖర్ రెడ్డి, దుర్గ ,బోయకొండ జి ఆర్ ఎస్ రమణ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు.వారందరూ యోగశాలలో పలు హోమాలలో పాల్గొన్నారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ,అర్చక సిబ్బంది సేవలందించారు.

## ఉప వైద్య కేంద్రానికి వైద్య ఉపయోగకర వస్తువులు విరాళం



**చౌడేపల్లి సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని పంచాయతీ కేంద్రం పరికిదొనలో గల ఉప ఆరోగ్య కేంద్రానికి దాత వైద్య ఉపయోగకర వస్తువులను అందించారు ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని సోనాకు దాతలు నుంజర్లపల్లికి చెందిన ప్రభాకర్ నాయుడు, నగేష్ నాయుడు లు వ్యాక్సిన్లు భద్రపరుచుకునేందుకు రిఫ్రిజిరేటర్ అదే విధంగా పలు వైద్య పరికరాలను అందించారు. దాతలను తెలుగుదేశం పార్టీ నాయకుడు వేలూరు సుబ్రహ్మణ్యం, చంగల్ రాయుడు తదితరులు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం




**చౌడేపల్లి సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్**
ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులు అధ్యాపకులచే కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో శుభ్రత పరిశుభ్రతను పాటించారు. ఆరోగ్య కేంద్రంలోని పిచ్చి మొక్కలను దిబ్బలను తొలగించారు.ఎన్ఎస్ఎస్ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలాజీ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయప్రకాష్ ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ద

## 29న సర్వ సభ్య సమావేశం

**మహానంది, సెప్టెంబర్24,(రిపబ్లిక్ న్యూస్):** ఈ నెల 29న మహానంది మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ మహమ్మద్ దౌలా బుధవారం తెలిపారు.మండల అధ్యక్షురాలు బుడ్డా యశస్విని అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తగిన సమాచారంతో హాజరు కావాలని కోరారు.

## జగ్గయ్యపేట బస్సు నిలిచిపోయిన వెంటనే ఎమ్మెల్యే తాతయ్య స్పందన

### ప్రయాణికులు సురక్షితంగా గమ్యానికి



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్24 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో నుండి విజయవాడ వైపు బయలు దేరిన బస్సు కీసర టోల్‌గేట్ దగ్గర వెనుక టైరు పగిలి ఆగింది. ఈ క్రమంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు అని తెలిసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వెంటనే బస్సు వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. డ్రైవర్, కండక్టర్‌లతో మాట్లాడి, జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కి ఫోన్ చేసి, ప్రత్యామ్నాయ బస్సును పంపించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేరవేయమని ఆదేశించారు.
ప్రయాణికులు ఎమ్మెల్యే తాతయ్య కృషిని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## జగ్గయ్యపేట-మాదిపాడు వంతెనకు 'ముక్త్యాల రాజా' నామకరణకు ఎమ్మెల్యే వినతి



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్24 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కృష్ణానదిపై నిర్మితమవుతున్న జగ్గయ్యపేట%-%మాదిపాడు వంతెనకు స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సేవకుడు ముక్త్యాల రాజా వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ పేరు పెట్టి నామకరణం చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వినతిపత్రం సమర్పించారు.
నేపథ్యం: ఈ వంతెన ముక్తేశ్వర పురం గ్రామాన్ని మాదిపాడు తో అనుసంధానిస్తుంది, జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధికి కీలకమైన ప్రాజెక్ట్. ముక్త్యాల రాజా నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సేవలు అందించారు, 5,000 ఎకరాల భూమి, రూ.52 లక్షల విరాళం ఇచ్చి ప్రజాసేవలో ముందంజనిచ్చారు.
సాంస్కృతిక సేవలు:ముక్త్యాల రాజా ఆయుర్వేద రసాయనశాల, సాహిత్యం, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహకులు, కవులు, పండితులు, వాగ్గేయకారులను ప్రోత్సహిస్తూ ముక్త్యాలను సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దారు.
**ఎమ్మెల్యే వినతి:**"జరిగే వంతెనకు ఆయన పేరును పెట్టడం ద్వారా జగ్గయ్యపేట అభివృద్ధికి, ఆంధ్రప్రదేశ్ పురోగతికి ఆయన చేసిన సేవలకు గుర్తింపు ఇవ్వాలి" అని ఎమ్మెల్యే తాతయ్య అభ్యర్థించారు.

## నందిగామ పోలీస్ స్టేషన్ లో దుర్గా మాతకు ప్రత్యేక పూజలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్24 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామలో దసరా మహోత్సవాల సందర్భంగా నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్‌లో శ్రద్ధతో శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్నారు. సీఐ వై.వి.ఎల్. నాయుడు ఆధ్వర్యంలో స్టేషన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి చిత్రపటానికి వేద పండితులు దుర్భాకుల ఆంజనేయ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చా రణతో విశేష పూజలు నిర్వహించారు. పోలీసులు, సిబ్బంది అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిపూర్వకంగా ఉత్సవాలను జరుపుకున్నారు.

## శుభవర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కరస్ గుత్తి రోడ్డు లో నూతనంగ శుభవర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభవర షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులువారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి, దొండి రావు మాజీ ఎంపీటీసీలు,గోవింద్ రావు,శ్రీధర్ రెడ్డి,మొహినోద్దీన్,గౌస్ చిస్తి,విజయ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో నీటి సరఫరా నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అసంతృప్తి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి మున్సిపాలిటీలో నీటి సరఫరాలో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బుధవారం అధికారులతో సమావేశమై అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజుకు 7 ఎంఎల్డీ నీరు అవసరమైతే కేవలం 4 ఎంఎల్డీ మాత్రమే సరఫరా అవుతోందని, ఇది సరికాదని ఆయన అన్నారు. నేటి బకాయిలను వెంటనే వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# ముగిసిన గురు రాజా ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు

**విజేతగా నిలిచిన వారియర్స్ జట్టు,రన్నర్స్ కప్ అందుకున్న లెజెండ్స్ జట్టు**

**బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ, మౌలాలి రెడ్డి**

**ఉపాధ్యాయుల లో ఉత్సాహం నింపడానికి పోటీల నిర్వహణ: షావలి రెడ్డి**





**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందానికి గత రెండు రోజులుగా శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి.బహుమతి ప్రధానోత్సవానికి నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని విజేత జట్టుకు,రన్నర్స్ జట్టుకు, వ్యక్తిగత ప్రతిభ చూపిన క్రీడాకారులకు ట్రోఫీలు, జట్టు సభ్యులకు పతకాలు అందజేసి అభినందించారు.టైటాన్స్,లెజెండ్స్,వారియర్స్ పేర్లతో మూడు జట్లుగా ఏర్పడి క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించగా,ఫైనల్ మ్యాచ్ లో లెజెండ్స్,వారియర్స్ హోరాహోరీగా పోటీ పడగా , వారియర్స్ జట్టు 16 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించి గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. వారియర్స్ జట్టు కెప్టెన్ సుబ్బారావు జట్టు సభ్యులతో కలిసి ట్రోఫీని అందుకున్నారు. లెజెండ్స్ జట్టు కెప్టెన్ షేక్షావలి రెడ్డి రన్నర్స్ ట్రోఫీ అందుకున్నారు.వ్యక్తిగత ప్రతిభకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షాహిన్ షా, బెస్ట్ బ్యాట్స్ మన్ గా రాజు, బెస్ట్ ఫీల్డర్ గా చైతు, బెస్ట్ బౌలర్ గా మనోహర్ రెడ్డి, ఫైనల్స్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గోపాల్ ట్రోఫీలు, నగదు బహుమతులు అందుకున్నారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలియజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మనోహర్ రెడ్డి,శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.





## శుభవర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కరస్ గుత్తి రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన శుభవర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభవర షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు ఫోక్ సింగర్ మంగ్లీ, హీరోయిన్ పాయల్ రాజ్ పుత్,మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశు రాం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, %జూఖఎం% చైర్మన్ కృష్ణ గౌడ్,టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, నాయకులు చింటూ నరేష్,రాజు ముదిరాజ్,సమీ, తదితరులు ఉన్నారు.

## సిర్గాపూర్ మండలము లో చిరుత సంచరిస్తోంది.జర జాగ్రత్త : కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,సిర్గాపూర్ సెప్టెంబర్ 25రిపబ్లిక్ న్యూస్**
నారాయణ కి నియోజకవర్గం సిర్గాపూర్ మండలం కడ్పల్ అడవిలో చిరుత సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకట్ రెడ్డి బుధవారం తెలిపారు. కడ్పల్, ఖాజాపూర్, సంజీవనరావుపేట, నాగధర్, కృష్ణాపూర్, ఖానాపూర్, బీబీపేట్ గ్రామాల ప్రజలు రాత్రి పూట జాగ్రత్తగా ఉండాలని, పశువులను, మేకలు, గొర్రెలను పొలాల వద్ద ఉంచవద్దని సూచించారు. రాత్రి పూట ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, గత కొన్ని రోజులుగా రాత్రి పూట లేగదూడలను తినేస్తుందని ఆయన పేర్కొన్నారు.



# చెరువులో పడి వ్యక్తి మృతి

## అంత్యక్రియలకు వెళ్ళి అనంతలోకాలకు

**తాగిన మైకంలో చెరువులోకి దిగి మృతి**





**బషీరాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజా రిపబ్లిక్)** మంతట్టి గ్రామానికి చెందిన లింగంపల్లి శానప్ప, తండ్రి శామప్ప, వయసు 52 సంవత్సరాలు, వృతి: కూలి అనే అతడు గత 20 సంవత్సరాల క్రితం లింగంపల్లి గ్రామం, సేడం తాలూకా, కర్ణాటక రాష్ట్రం నుంచి బ్రతుకు తెరువు నిమిత్తం బషీరాబాద్ మండలంలోని మంతట్టి గ్రామానికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ తన భార్య పిల్లలతో స్థిరపడ్డాడు. అయితే తేదీ 23.09.2025 నాడు అదే గ్రామానికి చెందిన అబూషేర్ అనే వ్యక్తి యొక్క అంత్యక్రియల కోసం శానప్ప వెళ్ళినాడు, తిరిగి వస్తుండగా సాయంత్రం 06:00 గంటల సమయంలో మద్యం తాగిన మైకంలో మంతట్టి గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ కి ఎదురుగా ఉన్నటువంటి పిన్ చెరువులోకి స్నానం చేయడానికి దిగినాడు, తిరిగి బయటికి రాలేదు, ఈ విషయం తెలుసుకున్న మృతుడు శానప్ప భార్య లింగంపల్లి లక్ష్మి తన కుటుంబ సభ్యులతోపాటు పిన్ చెరువు దగ్గరకు వెళ్లి వెతకగా శానప్ప ఆచూకీ లభించలేదు, చీకటి పడటంతో ఇంటికి వెళ్లిపోయి తిరిగి మరుసటి రోజు ఉదయం నుండి గజ ఈతగాళ్లు సహాయంతో వెతకగా మధ్యాహ్నం సుమారు 01:30 గంటల సమయానికి శానప్ప యొక్క శవం ఆ చెరువులో దొరికింది. త్రాగిన మైకంలో చెరువులో దిగడం వలన ప్రమాదవశాత్తు తన భర్త మరణించినాడని, అతని మరణం పై ఎవరి పైనా ఎలాంటి అనుమానం లేదని మృతుడు శానప్ప భార్య లింగంపల్లి లక్ష్మి ఫిర్యాదు చేయగా ఇట్టి ఫిర్యాదు మేరకు బషీరాబాద్ ఎస్సై ఎండీ.నూమాన్ అలీ కేసు నమోదు చేయడం జరిగింది.

## దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ రూరల్ సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో నవాదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో మాజీమంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ లోకాలను ఏలే తల్లి అమ్మ అలాంటి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్న నవాదుర్గ సేవసమితి వారు ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుతున్నందుకు నవాదుర్గ సేవా సమితి సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపీ రాజరెడ్డి, ఆలయ చైర్మన్ దాసరి గంగధర్,మండల్ ప్రదాన కార్యదర్శి గుర్రం మహేందర్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,తలారి రాజేష్,కడకుంట్ల నరేష్ బొమ్మకంటి నవీన్,భూక్య రాకేష్ ,దువ్వాక రాజరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్ మరియు నవాదుర్గ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

## సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని, ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో జరుపుకోవాలని అన్నారు. కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు మహిళా ఉద్యోగులు, సంక్షేమ శాఖ సిబ్బంది రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఉంచి, ఆడి, పాడి ఆనందోత్సాహాలతో సంబరాల్లో పాల్గొన్నారు.





# దొంగ అవతారం ఎత్తిన పోలీస్

## 5 తులాల బంగారు ఆభరణాలు రికవరీ

## ఇంటికి కన్నం వేసి దొంగతనం కు పాల్పడిన ఇద్దరు నిందితులు అరెస్ట్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి**
**(రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 24)**
2025 వ సంవత్సరం ఫిబ్రవరి నెల 19వ తారీఖున కర్నూలు నగరం కల్లూరు లోని తెలుగు వీధిలో నివాసం ఉంటున్న కారు డ్రైవర్ గురుస్వామి వారు ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి బీరువాలో దాచుకున్న సుమారు 11 తులాల బంగారు ఆభరణాలను అదేవిధంగా 15000 /- రూపాయల నగదును ఎత్తుకు వెళ్ళినట్లు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు ఫోర్త్ టౌన పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యి ఉన్నది. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పి జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నాలుగో పట్టణ ఇన్స్పెక్టర్ విక్రమ సింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ షాకీర్ , కానిస్టేబులు ఎల్లా శివుడు , సుబ్బరాయుడు లు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి విచారణలో భాగంగా ఈ మధ్యకాలంలో జైలు నుంచి రిలీజ్ అయినటువంటి నిందితుల వివరాలను సేకరించి వారిని సాంకేతిక పరిజ్ఞానంతో ఆరా తీస్తుండగా దొంగతనం జరిగిన టైంలో గుడివాడ కి చెందిన జగదీశ్ కదలికలు ఉన్నట్టుగా గమనించడం జరిగింది. ఇతని గురించి పూర్తి స్థాయిలో ఆరా తీసి నిఘా ఉంచడం జరిగింది. నిన్నటి రోజున జగదీశ్ మరియు ఇతని కి సహకరించిన వ్యక్తి కర్నూల్ వస్తున్నారన్న సమాచారం పై ఇద్దరినీ మిస్టర్ ఇడ్లీ హోటల్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించిగా వారిని పై కేసు ముద్దాయిలుగా నిర్ధారించుకొని అరెస్ట్ చెయ్యడం జరిగింది వారి నుండి 5 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేయడం జరిగింది. నేరానికి వినియోగించిన కృపానందం పల్సర్ మోటార్ సైకిల్ ని కూడా సీజ్ చేసి, వారిని రిమాండ్ కి తరలించడం జరిగింది.

నిందితులు:
ముద్దాని జగదీష్, తండ్రి చిన్నరావ్, వయసు 25 సంవత్సరాలు, సీతార్ సెంటర్, విజయవాడ సిటీ, గుడివాడ విలేజ్ %ఒ% మండల్, కృష్ణ జిల్లా.
ఎద్దుల కృపానందం
తండ్రి దేవరాజు, లక్ష్మి టౌన్ షిప్, కర్నూల్
జగదీశ్ పై 25 కి పైగా దొంగతనం కేసులు ఉన్నాయి.
ఇతనికి సహకరించిన కృపానందం, కర్నూల్ రెండవ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తూ గత ఆగష్టు లో కంభం పోలీస్ వారు అరెస్ట్ చేసి గిద్దలూరు జైలు లో ఉంచగా సస్పెన్షన్ లో ఉన్నాడు.

## పంట కోత ప్రయోగాలకు శిక్షణ తరగతులు

**ఏ డి ఏ వెంకటరాముడు**



**అనంతపురం గుత్తి, సెప్టెంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**మండల కేంద్రంలోని క్షేత్రస్థాయి సిబ్బందికి పంటకోత ప్రయోగాలను నిర్వహించేందుకు శిక్షణ ఇవ్వనున్నారు.రైతులకు బీమా పరిహారం చెల్లించేందుకు పంటకోత ప్రయోగాలు కీలకమన్నారు. అందులో భాగంగానే బుధవారం వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ పంటకోత ప్రయోగాల ద్వారా పంట దిగుబడి, ఉత్పత్తి ఫలితాలను అంచనా వేయడానికి వీలవుతుందని తెలియజేశారు.ప్రధానమంతిర ఫసల్ భీమ యోజన (పి.ఎం.ఎఫ్.బి.వై )అమలుకు, కరువు మండలాలను ముందస్తు అంచనాలు చేయాలన్నారు.వ్యవసాయానికి సంబంధించిన రాష్ట్ర, జాతీయ స్థూల ఆదాయాన్ని అంచనా వేయుటకు, పంటల వారిగా ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవడం చాలా ప్రధాన పాత్ర పోషిస్తుందని ఏ ఎస్ ఓ శ్రీమివాస నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఏ వెంకటరాముడు, ఏవో ముస్తాక్ అహమ్మద్, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ నాయక్, ఆర్ ఎస్ కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మట్కా బీటర్లు అరెస్ట్



**గుత్తి సెప్టెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మున్సిపాలిటీ పరిధి నందు రాబడిన సమాచారం మేరకు ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బుధవారం గుత్తి టౌన్ లోని అమృత్ టాకీస్ వెనకాల ఎస్సీ కాలనీ నందు మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారం అందడంతో పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించి మాతంగి రాము, మాతంగి ఎల్లమ్మ,బెస్త రామాంజనేయులు అను ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.25300/- మరియు మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని పోలీసులు కేసు నమోదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణి



**మహానంది, సెప్టెంబర్24, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది గ్రామ పంచాయితీ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులను అందజేసినట్లు ఎంపిడిఓ మహమ్మద్ దౌలా తెలిపారు. బుధవారం మహానంది లోని సచివాలయం లో కార్మికులకు అందజేసినట్లు తెలిపారు. డి ఎల్డిఓ శివారెడ్డి, ఈఓఆర్డీ నాగేంద్రుడు, పంచాయితీ సెక్రటరీ భాస్కర్ ,వెల్ఫేర్ అధికారి లోకేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్



**మహానంది, సెప్టెంబర్24, (రిపబ్లిక్ న్యూస్):**
నల్లమల అటవీ ప్రాంతంలోని బొగద మలుపు వద్ద వాహనం నిలిచిపోవడంతో బుధవారం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బెంగళూరు నుంచి విజయవాడకు వెళుతున్న ఓ భారీ క్రేను నల్లమల అటవీ ప్రాంతంలో మలుపులు తిరిగే సమయంలో రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయింది. దీంతో గిద్దలూరు వైపు నుంచి నంద్యాలకు, నంద్యాల వైపు నుంచి గిద్దలూరు వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాదాపు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఏర్పడింది. వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోవడంతో గిద్దలూరు- మహానంది పోలీసులు మూడు గంటలకు పైగా శ్రమించి ట్రాఫిక్ అంతరాయం లేకుండాచర్యలు తీసుకున్నారు. కొన్ని వాహనాలను ముందస్తు జాగ్రత్తగా దిగుమెట్ట అటవీ ప్రాంతం చెక్ పోస్ట్ వద్ద అధికారులు నిలిపివేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No :/2023/87888



# సుంకులమ్మ దేవాలయంలో ప్రత్యేక అలంకారంలో అమ్మవారు.



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా రిపబ్లిక్):** నంద్యాల పట్టణం సుంకులమ్మ వీధిలోని పురాతన సుంకులమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు, దేవస్థానం కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ, గౌరవ అధ్యక్షులు గోపిశెట్టి వెంకటసుబ్బయ్య లు మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారిని గుడి ప్రాంగణంలో ఉన్న శివాలయం సీతారాముల వారుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించడం జరుగుతుందని,ప్రజలు అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఏపీఎస్పీసీఎల్ కు భూమి కేటాయింపుపై ప్రతిపాదనలు వెంటనే పంపండి

## - నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 24,(ప్రజా రిపబ్లిక్):** ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) వారికి లీజ్ ప్రాతిపదికన భూముల కేటాయింపుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా అధికారులకు సూచించారు. బుధవారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సీసీఎల్ఏ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో భూ కేటాయింపుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డీఆర్ఓ రామునాయక్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహారావు తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం గతంలో భూమి కేటాయింపు ప్రతిపాదనను సమర్పించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నంద్యాల జిల్లాలోని గడివేముల మండలం, గని గ్రామ పరిధిలో లభ్యమయ్యే ప్రభుత్వ భూమిని పరిశీలించాం. సుమారు 604.99 ఎకరాల భూమిని లీజ్ బేసిస్‌పై కేటాయించేందుకు ప్రతిపాదన సిద్ధం చేసి, వెంటనే సీసీఎల్ఏ కార్యాలయానికి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే భూమి కేటాయింపులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా సర్వే నంబర్ల వారీగా హద్దులను స్పష్టంగా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# యువత క్రమశిక్షణతో సాధన చేస్తే లక్ష్యాలను చేరుకోవచ్చు

**:జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**రాష్ట్రస్థాయి మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ పోటీల విజేత శివను అభినందించిన ఎన్ఎండి ఫిరోజ్.**




**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 24,(ప్రజా రిపబ్లిక్):** రాష్ట్ర స్థాయి మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన శివను నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అభినందించారు. సెప్టెంబర్ 21న పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ పోటీల్లో నంద్యాల యువకుడు పి. శివ మెన్స్ ఫిజిక్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం గెలిచాడు. దాదాపు 200 మంది పోటీదారుల మధ్య అతని క్రమశిక్షణ, ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. శివ విజయానికి వెనుక న్యూ బాడీ లైన్ జిమ్ కోచ్ షేక్ ఖాజా మొహిద్దీన్ కఠిన శిక్షణ, అంకితభావం ప్రధాన కారణమని అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నుంచి వచ్చిన యువకుడు రాష్ట్రస్థాయి వేదికపై మెరిసి, మన పట్టణానికి గర్వకారణంగా నిలిచాడని అన్నాడు . ఈ విజయం యువతకు ప్రేరణ, క్రమశిక్షణతో సాధన చేస్తే ఏ లక్ష్యం అయినా చేరుకోవచ్చని స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి 7 వార్డు ఇంచార్జి సైలాబ్, బాడీ లైన్ జిమ్ కోచ్ షేక్ ఖాజా పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల్లో యూరియా పంపిణీ




భోజనం గ్రామంలో రైతులకు ఏరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 24 ,(రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలోని సంత జూటూరు, భోజనం గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో యూరియా పంపిణీనీ మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పర్యవేక్షించారు. బుధవారం ఆయన ఆయా గ్రామాల్లో పర్యటించి రైతు సేవా కేంద్రాల ద్వారా 1530 టన్నుల యూరియాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో రైతు సేవా కేంద్రాలలో టైం స్లాట్ పద్ధతిలో టోకన్లు జారీ చేసి టోకన్లో కనపరచిన సమయానికి యూరియా తీసుకువెళ్లాలని రైతులను ఏవో కోరారు. యూరియాతోపాటు డిఏపి కాంప్లెక్స్ ఎరువులు మార్ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేస్తామని కావాల్సిన రైతులు వెంటనే సంబంధిత రైతు సేవ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

**సెప్టెంబర్ 30 నాటికి పంట నమోదు పూర్తి చేయాలి:** ఖరీఫ్ 2025న సాగుచేసిన పంటలను పంట నమోదు చేసుకోవడానికి ఈనెల 30వ తారీకు చివరి రోజు అని ఏవో తెలిపారు. పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలు పథకాలు వర్తిస్తాయని రైతులకు ఏవో వివరించారు. అనంతరం సంత జుటూరు, భోజనం గ్రామాల్లో ఏవోతో పాటు పరమటూరు కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సాయిబాబ రెడ్డి యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సునందన, ఆయుష, రామకృష్ణ, ఎంపీఈఓ అంజలి, వీఆర్వో నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ చౌడయ్య, పోలీస్ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎరువులను పారదర్శకంగా సరఫరా చేయండి

## ఈ నెలాఖరులోపు ఖరీఫ్ పంటల నమోదు పూర్తి చేయండి -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 24, (ప్రజా రిపబ్లిక్):** జిల్లాలో ప్యాక్స్ ద్వారా రైతులకు రసాయనిక ఎరువులు నేరుగా సరఫరా చేస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చిన ప్యాక్స్‌లకే అనుమతులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టంచేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీఓలు, తహసిల్దారులు, వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎరువుల సరఫరా, ఈ-పంట రికార్డింగ్, రైతుల రిజిస్ట్రేషన్, కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల జారీ, ప్రాజెక్టులకు భూముల కేటాయింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్ తదితర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ యూరియా ఎరువుల పంపిణీ సక్రమంగా జరగకపోవడంపై పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్న నేపథ్యంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు తగిన శిక్షణ ఇచ్చి రైతులకు సరైన రీతిలో ఎరువులు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 8 లక్షల 83



వేల ల్యాండ్ పార్సల్స్‌లో 2,90,000 పార్సల్స్ (33%) మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 5 లక్షల 41 వేల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, ఇప్పటివరకు 3 లక్షల 86 వేల ఎకరాలు (71%) మాత్రమే నమోదు చేసారన్నారు. ఈనెలాఖరులోపు ఖరీఫ్ పంటల బుకింగ్ పూర్తిచేయాలని అన్ని మండలాల వ్యవసాయ సిబ్బందికి కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఇప్పటికే నమోదు చేసిన పంటల రికార్డులను వెంటనే వ్యవసాయ అధికారులు పరిశీలించి ధృవీకరించవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ పంట సూపర్ చెక్ రికార్డులను కూడా అధికారులు ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా చాగలమర్రి, బనగానపల్లి, రుద్రవరం, గడివేముల మండలాల్లో అధిక మొత్తం పెండింగ్‌లో ఉన్న నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ విషయంలో ఇంకా 4,500 మంది రైతులు నమోదు కావాల్సి ఉందని, ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ విధానంపై డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు డివిజన్లలో వర్క్‌షాప్‌లు పూర్తయ్యాయని, మిగిలిన డివిజన్లలో కూడా తక్షణమే పూర్తి చేయాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 30 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరులో ఇప్పటివరకు 15,593 మందికి పంపిణీ పూర్తయిందని, మిగిలిన కార్డులను కూడా తక్షణమే రైతులకందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తహసిల్దార్లను ఆదేశించారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీ గాయత్రీ దేవిగా ఉమాదేవి అమ్మవారు



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 24,( రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అడవి ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి వెలసిన ఓంకార క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.మూడవ రోజు బుధవారం ఉమాదేవి అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు చక్రపాణి తెల్లవారుజామునే అమ్మవారిని శ్రీ గాయత్రీ దేవి గా అలంకరణ చేశారు. ఆ తర్వాత అమ్మవారికి రుద్రాభిషేకం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు బైరెడ్డి లక్ష్మిరెడ్డి ఆయన ధర్మపత్ని లక్ష్మీదేవి లు పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.

# ఎస్సీడీపీ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి

**ఎస్సీడీపీతో 292 మంది నేతన్నలకు లబ్ధి**

**ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి వీడియో కాన్ఫరెన్స్**

**నిపుణులు, ఫ్యాషన్ డిజైన్లతో చేనేతలకు శిక్షణ**

**పట్టు సాగు పెంచేలా రైతులకు అవగాహన**

**రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎన్. సవితమ్మ**

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, సెప్టెంబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):** హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణిచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎన్. సవితమ్మ తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవితమ్మ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే



విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి కవితమ్మ మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్దిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వమన్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన దేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి



ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు.

**పట్టు సాగు పెంచేలా చర్యలు**

సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవితమ్మ తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్లు శుభ్రతపై దృష్టి






**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 24, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బుధవారం,స్వచ్ఛతే సేవ ఉద్యమంలో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా వద్ద నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్, రాయలసీమ ఎక్స్ ప్రెస్ హైవే ప్రాజెక్టు హెడ్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో బుధవారం శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల శుభ్రతతో పాటు మొక్కలు నాటి, ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐఈటీం సభ్యులు పాల్గొన్నారు. మొక్కలు నాటి, ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ తీసుకున్నారు. కార్యక్రమం అక్టోబర్ 2 వరకు కొనసాగుతుందన్నారు.

# శ్రీ మాణిక్యాంబ దేవి అలంకరణలో దర్శనం ఇచ్చిన అమ్మవారు.





**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ లో గల శ్రీమతి కసెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్స్ కమిటీ కళ్యాణమండపం దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మూడవరోజు అమ్మవారు శ్రీ మాణిక్యాంబ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణమండపం అధ్యక్షులు కసెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేశ్వర శర్మ అర్చకత్వంలో ఉదయం అభిషేకాలు సాయంత్రం కుంకుమార్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కసెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కల్యాణ మండపాన్ని విద్యుత్ దీపాలతో అంగనంగ వైభవంగా అలంకరించారు.

# మహిళా నేతలు అసెంబ్లీలో సందడి

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం జిల్లా మహిళా నేతలు అసెంబ్లీ సమావేశాల్లో సందడి చేశారు. నవరాత్రుల సదర్భంగా ప్రత్యేక దుస్తులతోఅసెంబ్లీకి వెళ్లాలని మహిళా నేతలు నిర్ణయం తీసుకోగా.. బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారం సందర్భంగా మహిళా ఎమ్మెల్యేలు నీలం రంగు దుస్తులు ధరించారు.అసెంబ్లీలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణని మహిళా ప్రజాప్రతినిధులు రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ, శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, పెనుగొండ శాసనసభ్యురాలు సవితమ్మ తదితరులు కలిశారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com